సందేశం

# దేశ వ్యాప్తంగా
# గెరిల్లా యుద్ధాన్ని – ప్రజాయుద్ధాన్ని
# తీవ్రతరం–విస్తృతం చేయండి!

## భారత విప్లవోద్యమ నిర్మూలనకై శత్రువు తలపెట్టిన
## విప్లవ ప్రతీఘాతుక నూతన వ్యూహాత్మక దాడి
## 'సమాధాన్' (2017–2022)ను ఓడించండి!

*పీఎల్‌జీఏ 17వ వార్షికోత్సవాన్ని డిసెంబర్ 2 నుండి 8 వరకు*
*విప్లవోత్సాహం, విప్లవ స్ఫూర్తితో జరపాల్సిందిగా యావత్తు పార్టీ కమిటీలకు, సభ్యులకు,*
*పీఎల్‌జీఏ ఎర్ర కమాండర్లకు, పోరాట యోధులకు, ప్రజా మిలీషియా బలగాలకు,*
*విప్లవ ప్రజా ప్రభుత్వాల, ప్రజా సంఘాల నాయకులకు, కార్యకర్తలకు, పీడిత ప్రజలకు*
*సెంట్రల్ మిలిటరీ కమీషన్ (సీఎమ్‌సీ), సీపీఐ (మావోయిస్టు) సందేశం!*

(ప్రజలందరికీ సర్క్యులేట్ చేయడం కోసం ఉద్దేశించిన కాపీ)


సెంట్రల్ మిలటరీ కమీషన్
సీపీఐ (మావోయిస్టు)

కులతత్వాన్ని, మతతత్వాన్ని నిర్మూలించలేదు. నరేంద్ర మోడీ ఎజెండాను నమ్మడమంటే ఈ దేశ ప్రజానీకం మరోసారి మోసపోవడమే. కాబట్టి మరోసారి దేశ ప్రజలు మోసపోకుండా నూతన ప్రజాస్వామిక విప్లవ విజయానికై సాయుధ పోరాట మార్గంలో పురోగమించాల్సిందే.

గత మూడేళ్ళ నరేంద్ర మోడీ పాలనలో బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు దాడులకు గురికాని పీడిత వర్గాలు, పీడిత సాంఘీక సముదాయాలు ఏ ఒక్కటి లేవు. ప్రతిపక్ష పార్టీలకుగానీ, ఎన్‌జీఓలకుగానీ, ఈ దాడులను అడ్డుకునే సత్తా లేదు. ఈ దాడులను తిప్పికొట్టాలంటే భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)లో, పీఎల్‌జీఏలో పీడిత ప్రజలు, పీడిత సాంఘిక సముదాయాలకు చెందిన వారంతా సంఘటితమయి, సాయుధమయ్యి ప్రతిఘటించాల్సిందే. అందుకే పీడిత వర్గాలకు, పీడిత సాంఘిక సముదాయాలకు, మత మైనారిటీలకు, పీడిత జాతులకు చెందిన వారంతా సీపీఐ (మావోయిస్టు)లో, పీఎల్‌జీఏలో వేలు, లక్షల సంఖ్యలో భర్తీ కావాల్సిందిగా సెంట్రల్ మిలటరీ కమీషన్ పిలుపునిస్తున్నది.

గత సంవత్సరకాలంలో దేశవ్యాప్తంగా ఆపరేషన్ గ్రీన్‌హంట్ దాడులను ఓడించడానికిగానూ మన పీఎల్‌జీఏ చేసిన సాహసోపేత టీసీఓసీ, ప్రతిఘటన చర్యల విజయాల్ని పెద్దఎత్తున ప్రచారం చేయండి. ఈ డిశంబరు నెలంతా భర్తీ క్యాంపెయిన్‌ను చేపట్టండి.

- ☆ విప్లవ ప్రతీఘాతుక 'సమాధాన్' నూతన దాడిని ఓడించండి! శత్రువును నిర్మూలిస్తూ ఆయుధాలను స్వాధీనం చేసుకోండి!
- ☆ శత్రువు ముందు లొంగుబాటు బానిసత్వంతో సమానం! రకరకాల ఆశలు చూపి లొంగదీసుకునే శత్రు ఎల్ఐసి విధానాన్ని తిప్పికొట్టండి!
- ☆ పార్టీ, పీఎల్‌జీఏ, ఐక్యసంఘటనలను సంఘటితం చేయండి!
- ☆ పీఎల్‌జీఏలో పెద్ద సంఖ్యలో యువతీ-యువకులను భర్తీ చేయండి!
- ☆ భూస్వామ్య, సామ్రాజ్యవాద వ్యతిరేక వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేయండి!
- ☆ బ్రాహ్మణీయ హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా బలమైన, సమరశీలమైన ఉద్యమాన్ని నిర్మించండి!
- ☆ మార్క్సిజం-లెనినిజం-మావోయిజం వర్ధిల్లాలి!
- ☆ పీఎల్‌జీఏ వర్ధిల్లాలి!
- ☆ సీపీఐ (మావోయిస్టు) వర్ధిల్లాలి!

**విప్లవాభినందనలతో,**
**సెంట్రల్ మిలిటరీ కమీషన్,**
**సి.పి.ఐ. (మావోయిస్టు)**

14-10-2017

## దేశ వ్యాప్తంగా గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం-విస్తృతం చేయండి!

## భారత విప్లవోద్యమ నిర్మూలనకై శత్రువు తలపెట్టిన విప్లవ ప్రతీఘాతుక నూతన వ్యూహాత్మక దాడి 'సమాధాన్' (2017-2022)ను ఓడించండి!

**ప్రియమైన కామ్రేడ్స్, ప్రజలారా!**

డిసెంబర్ 2 భారత విప్లవోద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే రోజు. సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, భూస్వామ్య దోపిడీ, పీడనల నుండి దేశ పీడిత ప్రజానీకాన్ని విముక్తి చేయడం కోసం సి.పి.ఐ. (మావోయిస్టు) నాయకత్వంలో 2000, డిసెంబర్ 2 ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పీఎల్‌జీఏ) ఆవిర్భవించిన రోజుగా, దేశ ప్రజలందరికీ సదా జ్ఞాపకం ఉండే రోజుగా నిలిచిపోయింది. మన పార్టీ సంస్థాపకులు, ఉపాధ్యాయులు, భారత విప్లవ నిర్మాతలు, అమరులు కామ్రేడ్స్ చారుమజుందార్, కన్హయ్ చటర్జీల దిశానిర్దేశంలో మన ప్రియతమ నాయకులు, అమరులు కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళిల ప్రేరణ, వేలాది అమరులు అందించిన స్ఫూర్తితో ఆ రోజున భారత పీడిత ప్రజల, ప్రపంచ పీడిత ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేస్తూ పీఎల్‌జీఏ ఏర్పడింది. రానున్న డిసెంబర్ 2తో మన వీర పీఎల్‌జీఏకు 17 ఏళ్ళు నిండుతాయి. ఈ సందర్భంగా యావత్తు పార్టీ కమిటీలకు, కమాండ్లకు, పార్టీ సభ్యులకు, పీఎల్‌జీఏ సాహసిక కమాండర్లకు, యోధులకు, విప్లవ ప్రజా ప్రభుత్వాల విప్లవ ప్రజా సంఘాల నాయకులకు-కార్యకర్తలకు, ప్రజా మిలీషియా సభ్యులందరికీ, విప్లవ ప్రజానీకానికీ సెంట్రల్ మిలిటరీ కమీషన్ (సీఎమ్‌సీ), సి.పి.ఐ. (మావోయిస్టు) ఎర్రెర్ర వందనాలు తెలియజేస్తోంది. గత సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా ఆపరేషన్ గ్రీన్‌హంట్ విప్లవ ప్రతీఘాతుక దాడిని ఓడించడానికి బహుముఖంగా (రాజకీయంగా, సైనికంగా, నిర్మాణపరంగా వగైరా) సాగించిన ప్రతిఘటన కృషిలో పాలుపంచుకున్న కామ్రేడ్స్‌కందరికీ సీఎమ్‌సీ విప్లవాభినందనలు తెలియజేస్తోంది. బుర్కపాల్ సహా వివిధ సాహసోపేత దాడుల్ని విజయవంతం చేసే క్రమంలో ప్రాణాలు ధారపోసిన వీర గెరిల్లాలకు, పలు ఎన్‌కౌంటర్లు, బూటకపు ఎన్‌కౌంటర్లలో, విద్రోహులతో-శత్రు కోవర్ట్ ఆపరేషన్లలో, దుర్ఘటనలలో, జైళ్లలో, పాము కాటుకు గురై, అనారోగ్యాలు తదితర కారణాలతో అసువులు బాసిన అమరులందరికీ వినమ్రంగా విప్లవాంజలి ఘటిస్తోంది. వారి కమ్యూనిస్టు విలువలు, వెరుపులేని సాహసం, ప్రజల పట్ల వారి అంకితభావం నుంచి నేర్చుకొని ప్రేరణ పొందుదాం. వారు కన్న కలల్ని, వారి ఆశయాలను సాకారం చేస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా సాగిన గెరిల్లాయుద్ధ చర్యల్లో గాయపడ్డ కామ్రేడ్స్ త్వరగా కోలుకుని సమరోత్సాహంతో తిరిగి యుద్ధరంగంలో దూకుతారని విశ్వసిస్తోంది.

ఈ సందర్భంగా డిసెంబరు 2 నుండి 8 వరకు దేశవ్యాప్తంగా ఉద్యమ ప్రాంతాలంతటా గ్రామాల్లో, పట్టణాల్లో పీఎల్‌జీఏ 17వ వార్షికోత్సవాన్ని విప్లవోత్సాహం, విప్లవ స్ఫూర్తితో జరపాల్సిందిగా యావత్తు పార్టీ శ్రేణులకు, పీఎల్‌జీఏ యూనిట్లకు, విప్లవ ప్రజా ప్రభుత్వాలకు, ప్రజా సంఘాలకు, ప్రజలకు సీఎమ్‌సీ పిలుపునిస్తోంది. శతృవు తలపెట్టిన విప్లవ ప్రతీఘాతుక నూతన వ్యూహాత్మక దాడి 'సమాధాన్' (2017-2022)ను ఓడించే లక్ష్యంతో పీఎల్‌జీఏను సంఘటితం చేయడానికి తోడ్పడేలా దేశవ్యాప్తంగా ఈ సందర్భంగా డిశంబర్ నెలంతా రిక్రూట్‌మెంట్ క్యాంపెయిన్‌ను చేపట్టాలని పిలుపునిస్తోంది.

భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడానికీ, ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెస్ నిర్దేశించిన కర్తవ్యాల సాధనకు అంకితమై, అలుపెరుగని కృషి సల్పుతూ ఆపరేషన్ గ్రీన్‌హంట్ దాడిని ఓడించడానికి పోరాడుతూ ఈ సంవత్సర కాలంలో దాదాపు 140 మంది కామ్రేడ్స్ అమరులయ్యారు. ఇందులో 30 మందికి పైగా మహిళా కామ్రేడ్స్ ఉన్నారు.

ఇందులో మన పార్టీ కేంద్రకమిటీ సభ్యులు ఇద్దరితో పాటు డీకేలో 98 మంది, బీజేలో 19 మంది, తెలంగాణలో ఇద్దరు, ఏఓబీలో ఏడుగురు, ఒడిశాలో ఇద్దరు, పశ్చిమ బంగ్‌లో ఒకరు, ఎమ్ఎమ్‌సీలో ఇద్దరు, పశ్చిమ కనుమల్లో ఒక కామ్రేడ్ ఉన్నారు. ఇందులో రాష్ట్ర కమిటీ స్థాయి కామ్రేడ్స్ ముగ్గురు, జడ్‌సి/డీవీసీ కామ్రేడ్స్ ఏడుగురు, సబ్-జడ్‌సి కామ్రేడ్స్ ముగ్గురు, ఏసీ/పీపీసీ కామ్రేడ్స్ 22 మంది, పార్టీ, పీఎల్‌జీఏ సభ్యులు 50 మందికి పైగా, విప్లవ ప్రజా ప్రభుత్వాలు, ప్రజాసంఘాలు, మిలీషియా కార్యకర్తలు సుమారు 40 మంది, విప్లవ ప్రజలు సుమారు 15 మంది ఉన్నారు.

అమరులైనవారిలో ఇద్దరు భారత విప్లవ నాయకులు, మన కేంద్రకమిటీ సభ్యులు కామ్రేడ్స్ నారాయణ సాన్యాల్ (బిజయ్‌దా, పొలిట్ బ్యూరో సభ్యుడు), కామ్రేడ్ కుప్పు దేవరాజ్ (రమేష్, యోగేష్)లు, రాష్ట్ర కమిటీ స్థాయి కామ్రేడ్స్ రఘునాథ్ మహాతో (బీజే శాక్ సభ్యుడు), హిమాద్రి రాయ్ (పశ్చిమ బంగ్ ఎస్‌సి సభ్యుడు), అజిత (కావేరి, వెస్టర్న్ ఘాట్స్ ఎస్‌జడ్‌సి సభ్యురాలు)లు ఉన్నారు.

పీఎల్‌జీఏ 17వ వార్షికోత్సవాల సందర్భంగా ఈ సంవత్సర కాలంలో అసువులు బాసిన అమరులందరినీ పేరుపేరునా స్మరించుకుంటూ, వినమ్రంగా తలవంచి వారికి విప్లవ జోహార్లర్పిద్దాం. వారి ఆశయ సాధనకు తుదకంటా పోరాడుదామని శపథం చేద్దాం.

## మిషన్-2017ను ఓడించడానికి దేశవ్యాప్తంగా మనం సాగించిన రాజకీయ, సైనిక, నిర్మాణ కృషి – ఫలితాలు :

దేశవ్యాప్త విప్లవోద్యమ నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2014 ప్రారంభం నుండే ఆపరేషన్ గ్రీన్‌హంట్ మూడవ దశ దాడుల్ని ప్రారంభించాయి. అయితే నరేంద్ర మోడి



**సమరశీలమైన ఉద్యమాన్ని నిర్మించండి!**

6. **ఉద్యమ ప్రాంతాలంతటా సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక, రాజ్య వ్యతిరేక వర్గ పోరాటాల్ని తీవ్రతరం చేయండి!**

విశాల గ్రామీణ ప్రాంతాలలో భూస్వాముల, వడ్డీ వ్యాపారుల, షావుకార్ల దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా భూమిలేని-పేద, మధ్యతరగతి రైతాంగాన్ని బలమైన వర్గ పోరాటాల్లోకి సమీకరించాలి. సామ్రాజ్యవాద ప్రపంచీకరణకు వ్యతిరేకంగా విస్థాపన తదితర రాజకీయ, ఆర్థిక, సామాజిక సమస్యలపై పెద్దెత్తున ప్రజల్ని రాజకీయ ఆందోళనల్లో సమీకరించాలి. వాటిని ప్రజాయుద్ధంతో జోడించాలి. విప్లవ, ప్రజాస్వామిక సంఘాలను, శక్తులను, వ్యక్తులను, విశాల ప్రజారాశులను సమీకరిస్తూ విశాల ప్రాతిపదికన బలమైన ప్రజా ఉద్యమాల్ని నిర్మించాలి.

7. **మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ప్రజాయుద్ధ ఎత్తుగడలను అభివృద్ధి చేసుకునే లక్ష్యంతో అన్ని రాష్ట్రాల్లో/స్పెషల్ ఏరియాల్లో/స్పెషల్ జోన్లలో సామాజిక పరిశోధన, వర్గ పరిశీలన నిర్వహించండి! వాటి ఆధారంగా సరైన ఎత్తుగడలను రూపొందించి నిర్దిష్ట పరిస్థితులకు సృజనాత్మకంగా అన్వయించి ప్రజాయుద్ధాన్ని అజేయంగా పురోగమింపజేయండి!**

8. **పార్టీ, మిలిటరీ నాయకత్వ శ్రేణుల, కార్యకర్తల సైద్ధాంతిక స్థాయిని ఉన్నతీకరించే కార్యక్రమాల్ని చేపట్టండి!**

9. **పీఎల్‌జీఏను రాజకీయంగా, మిలిటరీపరంగా, నిర్మాణపరంగా సంఘటితం (కన్సాలిడేషన్) చేయండి!**

దేశవ్యాప్తంగా ఉద్యమ ప్రాంతాలంతటా పీఎల్‌జీఏలోకి రిక్రూట్‌మెంట్ పెంచుకోవడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ప్రజా పునాదిని పెంచుకోవడానికి వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేస్తూ, అందులో ముందుకు వచ్చే క్రియాశీల, సమరశీల శక్తులను గుర్తించి వారిపై శ్రద్ధపెట్టి రిక్రూట్‌మెంట్‌ను పెంచుకోవాలి. ఉద్యమం బలహీనంగా ఉన్నచోట్ల పరిమిత వ్యక్తులను, సాపేక్షికంగా ఉద్యమం బలంగా ఉన్నచోట్ల పదుల, వందల సంఖ్యలో రిక్రూట్స్‌ను భర్తీ చేయాలి.

## సెంట్రల్ మిలటరీ కమీషన్ పిలుపు :

1947 ఆగస్టు 15 అధికార మార్పిడి తరువాత 70 ఏళ్ళు గడిచాయి. ఈ 70 ఏళ్ళ కాలంలో దేశంలోని అన్ని రకాల, రంగుల రాజకీయ పార్టీలు కేంద్రంలోగానీ, రాష్ట్రాల్లోగానీ అధికారాన్ని వెలగబెట్టాయి. కానీ ఈ పార్టీలు, ఈ దేశ పార్లమెంటరీ వ్యవస్థ ప్రజల దైనందిన, మౌలిక సమస్యల్లో ఏ ఒక్కదాన్ని కూడా పరిష్కరించలేక ఘోరంగా విఫలమయ్యాయి. భవిష్యత్తులో కూడ ఈ రాజకీయ పార్టీలు, పార్లమెంటరీ వ్యవస్థ ప్రజల సమస్యలను పరిష్కరించలేవు. ఇప్పుడు నరేంద్ర మోడీ ప్రవచిస్తున్న 'నవ భారత నిర్మాణం' కూడా ప్రజల సమస్యలను పరిష్కరించలేదు. అది దోపిడీ వర్గాలను మరింత సుస్థిరతం చేస్తుందేగానీ పేదరికాన్ని,

**చేసుకునే ఈ పథకాన్ని, దేశవ్యాప్తంగా రాజకీయంగా బహిర్గతపరిచే (పొలిటికల్ ఎక్స్‌పోజరి) ప్రచార ఉద్యమాల్ని చేపట్టండి!**

దోపిడీ పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, దేశ వ్యతిరేక సామ్రాజ్యవాద అనుకూల విధానాలతో దేశంలోని పీడిత ప్రజల్లో రోజురోజుకు పెరుగుతున్న సామాజిక అశాంతి, విప్లవానికి వనరుగా మారకుండా ఉండడం కోసం 'పేదరిక నిర్మూలన' పేరుతో గ్రామీణ, పట్టణ పేదలకు కొన్ని ఇండ్లు ఇచ్చినంత మాత్రాన్నే పేదరికం సమసి పోదని, గ్రామీణ, పట్టణ పేద ప్రజల సమస్య భూమి సమస్య, ఉత్పత్తి సాధనాలపై అధికారానికి, రాజ్యాధికారానికి సంబంధించిన సమస్య అని, అది పరిష్కారం కానంత వరకు దోపిడీ పాలకవర్గాలు అమలు చేసే సంస్కరణలు ఏవయినా పేదరికాన్ని రూపుమాపవని, గత 70 సంవత్సరాలుగా దోపిడీ పాలకవర్గాలు మన దేశ ప్రజల్ని బూటకపు అభివృద్ధి కార్యక్రమాలతో మోసగిస్తూనే ఉన్నాయని, ఈ 'నవ భారత' నిర్మాణ పథకం మరో మోసమేనని, ఆ మోసానికి బలి కారాదని ప్రజలకు అర్థం చేయించాలి.

**3. భారత దోపిడీ పాలక వర్గాల యుద్ధోన్మాదాన్ని, జాతీయోన్మాదాన్ని బహిర్గతం చేయండి!**

దేశంలోని పేదరికం, నిరక్షరాస్యత, రోగాలు, ఆకలి చావులు, రైతాంగ ఆత్మహత్యలు తదితర సామాజికార్థిక సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్ళించేందుకు భారత దోపిడీ పాలక వర్గాలు యుద్ధోన్మాదాన్ని, జాతీయోన్మాదాన్ని రెచ్చగొడుతున్నాయి. వాటికి బలికాకుండా ప్రజలను రాజకీయంగా చైతన్యవంతం చేయాలి. వీటికి పీడితవర్గం, కార్మికవర్గం బలవుతే విప్లవాలు విఫలమవుతాయి.

**4. పెచ్చరిల్లుతున్న ఫాసిజానికి వ్యతిరేకంగా పార్టీ చేతిలో బలమైన సాధనాలుగా పీఎల్‌జీఏనూ, ఐక్యసంఘటననూ తీర్చిదిద్దండి!**

పెచ్చరిల్లుతున్న ఫాసిజం సమాజంలోని వైరుధ్యాలను మరింత తీవ్రతరం చేస్తుంది. ఫలితంగా విప్లవ పరిస్థితులు విప్లవ సంక్షోభంగా పరిణమించవచ్చు. అటువంటి స్థితిలో రాజకీయంగా చైతన్యవంతమైన శక్తులు అనుకూల పరిస్థితిని కలిగి ఉంటాయి. అవి ప్రజలకు ప్రేరణ కల్పిస్తూ లక్షలాది మందిని కూడగట్టి ప్రజా విజృంభణలు సృష్టించే భూమిక పోషించగలుగుతాయి. బలాబలాల్లో మార్పును తీసుకురాగలుగుతాయి. అయితే పార్టీ చేతిలో బలమైన సాధనాలుగా పీఎల్‌జీఏనూ, ఐక్యసంఘటననూ తీర్చిదిద్దడం ద్వారా అవి ఈ భూమికను పోషించేలా చేయాలి. ఇందుకోసం అవి రాజకీయంగా వస్తున్న మార్పులను అర్థం చేసుకొని వాటికి అనుగుణంగా స్వయంగా అభివృద్ధి చెందాలి. చొరవను, వెసులుబాటును సంపాదించుకోవాలి.

**5. బ్రాహ్మణీయ హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా విప్లవ శక్తులను, ప్రజాస్వామికవాదులను, ప్రగతిశీల శక్తులను, సంస్థలను, మత మైనారిటీలను, లౌకికవాదులను, దళితులను, ఆదివాసీలను, మహిళలను కలుపుకుని విశాలమైన ఐక్యసంఘటనను, బలమైన,**



నాయకత్వంలోని ఎన్‌డీఏ (నేషనల్ డెమొక్రటిక్ అలయెన్స్-జాతీయ ప్రజాస్వామిక కూటమి) కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత దేశవ్యాప్తంగా ఈ దాడులు మరింత ఫాసిస్టు స్వభావాన్ని సంతరించుకుని తీవ్రంగా, విస్తృతంగా కొనసాగుతూ వస్తున్నాయి. మిషన్-2016ను మన పార్టీ నాయకత్వంలో పీఎల్‌జీఏ-ప్రజా మిలీషియా, విప్లవ ప్రజా ప్రభుత్వాలు, ప్రజా సంఘాలు, విప్లవ ప్రజానీకం బహుముఖ ప్రతిదాడి ఎత్తుగడలతో తిప్పికొట్టి ఓడించడంతో శతృవు మిషన్-2017ను రూపొందించుకున్నాడు. ఉద్యమ బలాబలాల ఆధారంగా దేశవ్యాప్తంగా మనం రాజకీయ, సైనిక, నిర్మాణ కృషిని తీవ్రతరం చేయడం ద్వారా మిషన్-2017ను ఓ మేరకు నిలువరించగలిగాం. ఇందులో కీలకమైనది దోపిడీ పాలక వర్గాల విప్లవ ప్రతీఘాతుక యుద్ధాన్ని ప్రతిఘటిస్తూ కొనసాగిన ప్రజాయుద్ధం-గెరిల్లాయుద్ధం. దానితో పాటు దైనందిన, మౌలిక సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేపట్టడం, ఐక్య కార్యాచరణ కార్యకలాపాలు పెరగడం, విస్థాపన వ్యతిరేక పోరాటాల్ని తీవ్రతరం-విస్తృతం చేయడం మొదలైనవి శత్రు దాడిని ఎదుర్కోవడంలో ఎంతగానో తోడ్పడినాయి. పార్టీ, మిలిటరీ రంగాల్లో అన్ని స్థాయిల్లో నాయకత్వ శక్తుల్ని తర్ఫీదు చేసుకోవడం కోసం నాయకత్వ తర్ఫీదు (లీడర్‌షిప్ ట్రైనింగ్) క్యాంపుల్ని కొనసాగించడం, నూతన ఎత్తుగడల్ని రూపొందించుకునే లక్ష్యంతో సామాజిక పరిశోధనను కొనసాగించడం, వ్యవసాయక విప్లవ కార్యక్రమాల్ని-విప్లవ సంస్కరణల్ని కొనసాగించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాం.

మిషన్-2017ను ఓడించడానికై పార్టీ నాయకత్వంలో పీఎల్‌జీఏ, విప్లవ ప్రజానీకం సాగించిన ప్రజాయుద్ధ-గెరిల్లాయుద్ధ చర్యల గురించి ఇక్కడ చూద్దాం.

ఈ సంవత్సరం డీకేలో 72 మంది పోలీసు, పారా మిలిటరీ, కమాండో బలగాలను నిర్మూలించి, 96 మందిని గాయపరిచారు. శతృవు నుండి 21 ఏకెలతో సహా 35 ఆధునిక ఆయుధాల్ని, దాదాపు 3500 తూటాల్ని స్వాధీనం చేసుకున్నారు. ఇదే కాలంలో 40 మంది పోలీసు ఇన్‌ఫార్మర్లను, ఇద్దరు ప్రజా శతృవులను, ఆరుగురు శతృ ఏజెంట్లను మట్టుబెట్టారు. ప్రజలను విస్థాపనకు గురిచేసే వివిధ రకాల దళారీ కార్పొరేట్ వర్గాల ప్రాజెక్టులను అడ్డుకోవడం కోసం ఎన్నో చోట్ల రోడ్లను, వంతెనల్ని, మొబైల్ టవర్లను, రైలు లైన్లను, వాహనాలను, కలపను తగులబెట్టారు, ధ్వంసం చేశారు.

డీకేలో కొనసాగిన ఎత్తుగడల ఎదురుదాడుల క్యాంపెయిన్ (టీసీఓసీ)ల్లో, ప్రతిఘటన చర్యల్లో భాగంగా నాలుగు పెద్ద చర్యలు – కొత్తచెరువు, బుర్కపాల్, కారంపల్లి, తొండమర్క జరిగాయి. వీటితోపాటు అనేక చిన్న, మధ్యరకం చర్యలు జరిగాయి. ఈ చర్యలు, ముఖ్యంగా బుర్కపాల్ ఆంబుష్ దేశవ్యాప్త విప్లవ శిబిరాన్నే కాకుండా అంతర్జాతీయంగా కూడా విప్లవ శిబిరానికి నూతనోత్సాహాన్నిచ్చి, విశ్వాసాన్ని పెంచాయి. అలాగే శతృ బలగాల మనోస్థైర్యాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి.

డీకేలో సాగిన టీసీఓసీ, ప్రతిఘటన చర్యలు మిషన్–2017కు గట్టి ప్రతిఘటనను ఇచ్చాయి. ఈ చర్యలతో పాటు దేశవ్యాప్తంగా కొనసాగిన గెరిల్లా యుద్ధ చర్యలతో, వాటి విజయానికి కారణంగా ఉన్న ప్రజా పునాది విస్తృతిని, నేటి దేశ, అంతర్జాతీయ పరిస్థితిని పరిగణనలోకి తీసుకున్న శత్రువు మిషన్–2017లోని తన వ్యూహాన్ని మార్చుకొని, 'సమాధాన్' పేరుతో రానున్న ఐదు ఏళ్ళ కాలంలో (2017–2022) భారత విప్లవోద్యమాన్ని నిర్మూలించే నూతన విప్లవ ప్రతీఘాతుక పథకాన్ని, వ్యూహం–ఎత్తుగడలను రూపొందించుకోవాల్సి వచ్చింది.

డీకేలో సాగిన టీసీఓసీ, ప్రతిఘటన చర్యలు గెరిల్లా బేసుల రక్షణకు ఉపయోగపడ్డాయి. బుర్కపాల్ లాంటి పెద్ద చర్యలు గెరిల్లాబేసుల రక్షణలో కీలకంగా నిలిచాయి. ఈ సంవత్సరపు టీసీఓసీ ప్రాథమిక స్థాయి ఇంప్రూవైజ్డ్ ఆర్టిలరీ నిర్మాణం–ఉపయోగంలో విస్తృతిని పెంచి, నూతన అనుభవాల్ని అందించింది. స్నైపర్ చర్యల విస్తృతి పెరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విప్లవోద్యమానికి అందే అన్ని రకాల వనరులను అడ్డుకుని, పీఎల్‌జీఏ నిర్వహించే యుద్ధ చర్యల విస్తృతిని–తీవ్రతను తగ్గించాలనుకునే దుష్ట పథకానికి విరుగుడుగా డీకేలోని గెరిల్లా యుద్ధ చర్యలు నూతన అనుభవాన్ని సంతరించుకొని, విప్లవ శిబిరంలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయి. పీఎల్‌జీఏ బలగాల కేంద్రీకరణతో బుర్కపాల్ తరహా జాయింట్ ఆపరేషన్స్ నడపడం, స్థానిక వనరుల ఆధారంగా ప్రాథమిక స్థాయి ఆర్టిలరీని నిర్మించుకోవడం, స్నైపర్లను తయారు చేసుకోవడం, ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్‌ల ద్వారా మైన్ యుద్ధతంత్రాన్ని తీవ్రతరం–విస్తృతం చేయడం అనేవి ఈ మధ్యకాలంలో డీకే గెరిల్లా జోన్ నుండి ముందుకు వచ్చిన నూతన అనుభవాలు. ఈ అనుభవాలు దేశవ్యాప్తంగా వివిధ గెరిల్లాజోన్లలో, ఎర్ర ప్రతిఘటన ప్రాంతాల్లో పీఎల్‌జీఏ బలగాల అభివృద్ధికి ఉపయోగపడతాయి.

ఏఓబీలో 2016–2017 సంవత్సరాల్లో సాగిన టీసీఓసీలో, ప్రతిఘటన చర్యల్లో 15 మంది పోలీసులు చావగా, 21 మంది పోలీసులు గాయపడ్డారు. ఇందులో ముంగారు గుమ్మి–సుంకి ఆంబుష్ పెద్ద రకపు చర్య. ఇందులో 9 మంది ఓఎస్ఏపీ (ఒడిశా స్టేట్ ఆర్మ్‌డ్ పోలీసు)లు నిర్మూలించబడి, నలుగురు గాయపడ్డారు.

తెలంగాణలో 2016–2017 సంవత్సరాల్లో నిర్వహించిన గెరిల్లాయుద్ధ చర్యల్లో నలుగురు పోలీసులు చచ్చి, ముగ్గురు పోలీసులు గాయపడ్డారు. చాలా సంవత్సరాల తరువాత తెలంగాణలో గెరిల్లా చర్యల్లో పోలీసుల నిర్మూలనలో ఫలితాలు సాధించడం మంచి పరిణామం.

మధ్యప్రదేశ్–మహారాష్ట్ర–ఛత్తీస్‌గఢ్ (ఎమ్ఎమ్‌సీ)లో 2016–2017 సంవత్సరాల్లో కొనసాగిన గెరిల్లా యుద్ధ చర్యల్లో నలుగురు పోలీసులు నిర్మూలించబడి, ముగ్గురు గాయపడ్డారు. ఒడిశాలో ఒక పోలీసు ఖతమయ్యి, ఏడుగురు పోలీసులు గాయపడ్డారు.

పైన పేర్కొన్న విధంగా సెంట్రల్ రీజియన్‌లోని డీకే, ఏఓబీ, తెలంగాణ, ఒడిశా, ఎమ్ఎమ్‌సీల్లో



పెరగనుంది. మరింత విస్తృతంగా, సమరశీలంగా పెరగనున్న ఈ ఉద్యమాలే విప్లవోద్యమ పురోగమనానికి, శత్రు దాడిని ఓడించడానికి అతి పెద్ద వనరు, ప్రాతిపదిక. అంతర్జాతీయంగా, దేశీయంగా ఏర్పడుతున్న ఈ అనుకూలతల ఆధారంగా తగిన కర్తవ్యాల్ని–ఎత్తుగడలను రూపొందించుకుని శత్రు దాడిని ఓడిద్దాం. భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని పురోగమింపజేద్దాం.

## కర్తవ్యాలు :

'ప్రస్తుత పరిస్థితి–మన కర్తవ్యాలు' అనే పేరుతో ఫిబ్రవరి 2017లో మన కేంద్రకమిటి విడుదల చేసిన సర్క్యులర్‌లో సాధారణంగా రానున్న రెండేళ్ళ కాలంలో పూర్తి చేయాల్సిన కర్తవ్యాల గురించి, ఎత్తుగడల గురించి దిశానిర్దేశం చేసింది. వాటిని దృష్టిలో ఉంచుకుంటూ దిగువ పేర్కొంటున్న కర్తవ్యాల పరిపూర్తికి కృషి చేయాలి.

1. **భారత విప్లవోద్యమ నిర్మూలనకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన విప్లవ ప్రతీఘాతుక 'సమాధాన్' దాడిని (2017–2022) ఓడించడంపై కేంద్రీకరించండి!**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన నూతన విప్లవ ప్రతీఘాతుక 'సమాధాన్' దాడి బహుముఖ దాడే. ఎల్ఐసీ వ్యూహం గైడెన్స్‌లో రూపొందించిన ఈ దాడి రాజకీయ, ఆర్థిక, సైనిక, సాంస్కృతిక రంగాలన్నింటిలో పరమ ఫాసిస్టు పద్ధతుల్లో, విప్లవ ప్రజానీకాన్ని, పార్టీ కాడర్లను, పీఎల్‌జీఏ యోధులను మోసగించే మోసపు ఎత్తుగడలతో, భారీ స్థాయి మానసిక యుద్ధంతో ముడిపెట్టి సాగుతుంది. ప్రజల భావాలను తమకు అనుకూలంగా మలచుకునేది (పర్‌సెప్షన్ మేనేజ్‌మెంట్)గా కొనసాగుతుంది. 'నవభారత' నిర్మాణం కోసం భారత దోపిడీ పాలక వర్గాలు రూపొందించుకున్న వ్యూహాత్మక పథకంతో కలిపి అర్థం చేసుకున్నప్పుడే ఈ దాడిని సమగ్రంగా అర్థం చేసుకోగలుగుతాం. అందుకోసం 'నవభారత' నిర్మాణంలోని కుట్రను, సమాధాన్ దాడి ఫాసిస్టు స్వభావాన్ని పార్టీ కాడర్లు, పీఎల్‌జీఏ యోధులు రాజకీయంగా అర్థం చేసుకుని విప్లవ ప్రజానీకానికి అర్థం చేయించాలి.

భారత విప్లవోద్యమ నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన నూతన విప్లవ ప్రతీఘాతుక పథకం ఆక్రామకమైనదే, అయినప్పటికీ దాని బలాన్ని–బలహీనతలను రెండింటినీ, దాన్ని ఎదుర్కోవడానికి మనకున్న బలం–బలహీనతలను రెండింటినీ సరిగా విశ్లేషించుకోవాలి. ఈ అవగాహనపై ఆధారపడి ఈ విప్లవ ప్రతీఘాతుక దాడిని ఎదుర్కొనే దాడి–ఆత్మరక్షణ ఎత్తుగడలను రూపొందించుకోవాలి. ఈ అవగాహనను మన పార్టీ, పీఎల్‌జీఏ కాడర్ల వరకు, అలాగే స్థానిక నిర్మాణాల వరకు, విప్లవ ప్రజానీకం వరకు తీసుకెళ్ళాలి. వారందరినీ శత్రు దాడిని ఎదుర్కోవడానికి రాజకీయంగా సన్నద్ధం చేసుకోవాలి. ఇది ఎంతో ముఖ్యమైనది.

2. **'నవ భారత' నిర్మాణం పేరుతో భారత దోపిడీ పాలకవర్గాలు తమ అధికారాన్ని సుస్థిరం**

ఈ సంవత్సరం మే నెలలో చైనా రాజధాని బీజింగ్‌లో వన్ బెల్ట్–వన్ రోడ్ (ఓబీఓఆర్) పథకం గురించి చర్చించడానికి చైనా బెల్ట్ అండ్ రోడ్ ఫోరం (బీఆర్ఎఫ్) రెండు రోజుల సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో 29 దేశాల అధినేతలు, వందకు పైగా దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. వన్ బెల్ట్–వన్ రోడ్ పథకం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తన ఆధిపత్యానికి పెద్ద సవాల్‌గా మారుతుందని అమెరికా భావిస్తోంది.

బలహీనపడుతున్న అమెరికా సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని పునరుద్ధరించేందుకు ఆ దేశ అధ్యక్షుడు డోనాల్ట్ ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు ప్రపంచ శాంతికి పెను ముప్పుగా మారుతున్నాయి. డోనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన వెంటనే సిరియా, ఆఫ్ఘనిస్తాన్‌లో అమెరికా సేనల్ని పెంచి అక్కడ దాడుల్ని తీవ్రతరం చేశాడు. మధ్యప్రాచ్యంలో శాశ్వత తిష్టవేసి, అక్కడి చమురును, మార్కెట్లను దోచుకోవడం కోసం ఇరాన్‌కు వ్యతిరేకంగా సౌదీ అరేబియాను నిలబెడుతూ ఆ రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలను ఆరిపోకుండా పెంచే దుష్ట పన్నాగాలు పన్నాడు. ఈ దశాబ్దంలో 35,000 కోట్ల డాలర్ల ఆయుధాల్ని సౌదీ అరేబియాకు అమ్మే ఒప్పందాలు కుదుర్చుకున్నాడు. సౌదీ అరేబియా, ఇరాన్‌ల వివాదానికి సున్ని–షియా విభేదాలను జోడించి మధ్యప్రాచ్య దేశాలన్నీ రెండు శాశ్వత వైరి పక్షాలుగా చీలిపోయే పరిస్థితులను మరింతగా రాజేశాడు. చైనాకు వ్యతిరేకంగా జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, ఇండియాలను నిలబెడుతున్నాడు. ఈ పరిణామాలన్నీ ప్రపంచ శాంతికి పెను ముప్పును కలిగించేవే.

ఫలితంగా విప్లవానికి అనుకూలంగా పెంపొందుతున్న పరిణామాలను ప్రపంచ కార్మికవర్గం, విప్లవకారులు, విప్లవ పార్టీలు సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగానే మన దేశంలో సామ్రాజ్యవాదానికీ, దేశీయంగా దాని దళారీలకు వ్యతిరేకంగా ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం చేయాల్సిన అవసరం ఉంది.

ప్రస్తుతం సామ్రాజ్యవాద దేశాలు ఆర్థికంగా, రాజకీయంగా అనుసరిస్తున్న విధానాలు ఆ దేశాల్లో దోపిడీ వర్గాల మితవాద, ఫాసిస్టు పార్టీల పెరుగుదలకు అవకాశాలు కల్పిస్తున్నట్టే, మరోవైపు ఆ విధానాలు కార్మికవర్గ, కమ్యూనిస్టు పార్టీలు పుట్టడానికి, చిన్న పార్టీలు పెద్ద పార్టీలుగా అభివృద్ధి కావడానికి, అవి సమరశీల పోరాటాలు చేపట్టడానికి అనుకూల పరిస్థితుల్ని కల్పిస్తున్నాయి.

మన దేశంలో సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్య దోపిడీ పీడనల తీవ్రత వల్లా ఉపాధి కోల్పోతున్న రైతులు, అడవులపై అధికారం కోల్పోతున్న అదివాసులు, ఉద్యోగాలు కోల్పోతున్న కార్మికులు, ఉద్యోగులు, ఉద్యోగాల భరోసాలేని విద్యార్థులు, బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టుల దాడులకు బలవుతున్న దళితులు, ముస్లింలు, ఆదివాసులు, పీడిత జాతులు అందరూ మున్నెన్నటికన్నా విస్తృతంగా, సమరశీలంగా కదులుతున్నారు. ఈ ధోరణి మరింతగా



గత సంవత్సరంన్నర కాలంలో 96 మంది పోలీసులు మట్టి కరువగా, 134 మంది గాయపడ్డారు.

ఈస్టర్న్ రీజియన్‌లోని బిహార్–ఝార్ఖండ్, పూర్వీ బిహార్–పూర్వోత్తర్ ఝార్ఖండ్, పశ్చిమబంగ్ రాష్ట్రాల్లో గత 10 నెలల కాలంలో పీఎల్‌జీఏ నిర్వహించిన 40కి పైగా ప్రతిఘటన చర్యల్లో 12 మంది పోలీసులు మరణించగా, ఏడుగురు గాయపడ్డారు. ఒక ప్రజావ్యతిరేక రాజకీయ నాయకుడిని, 10 మంది విప్లవ ప్రతీఘాతకులను నిర్మూలించారు. కోట్లాది రూపాయల ప్రభుత్వ, దోపిడీ వర్గాల, దళారీ నిరంకుశ కార్పొరేట్ కంపెనీల ఆస్తులను ధ్వంసం చేశారు.

గత 10 నెలల కాలంలో ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, బిహార్, ఝార్ఖండ్, ఏఓబీ, ఒడిశా, తెలంగాణ, ఎమ్ఎమ్‌సీ, పశ్చిమ బంగ్, పశ్చిమ కనుమల్లోని వివిధ గెరిల్లా జోన్లల్లో, ఎర్ర ప్రతిఘటన ప్రాంతాల్లో 200కి పైగా గెరిల్లా దాడులను పీఎల్‌జీఏ నిర్వహించింది. ఈ దాడుల్లో దాదాపు 110 మందికి పైగా పోలీసులు మరణించారు, సుమారు 135 మంది పోలీసులు గాయపడ్డారు. సుమారు 75 మంది ప్రజా శత్రువులు, ప్రజా వ్యతిరేక రాజకీయ నాయకులు, విప్లవ ప్రతీఘాతకులు, ఇన్‌ఫార్మర్లు, కోవర్టులు మట్టిగరిచారు. వీటితో పాటు మన విప్లవోద్యమ ప్రాంతాల్లో వేలాది మంది ప్రజలను సమీకరించి భూస్వామ్య వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేక, విస్థాపన వ్యతిరేక ప్రజా పోరాటాలు, రాజ్యహింసకు వ్యతిరేకంగా ప్రత్యేకించి మహిళలు పెద్దెతున్న పాల్గొన్న ప్రతిఘటనా పోరాటాలు నిర్వహించబడినాయి.

ఈ విధంగా ఇప్పటికే విప్లవోద్యమ ప్రాంతాల్లో సంపాదించుకున్న అనుభవాలపై ఆధారపడి, డీకే, బిజె తదితర గెరిల్లాజోన్లలో, ఎర్రప్రతిఘటనా ప్రాంతాల్లో, నూతనంగా విస్తరిస్తున్న ప్రాంతాల్లో ఆ అనుభవాలను నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా అన్వయించుకోవడం ద్వారా, ఆయా ప్రాంతాల్లో కొనసాగుతున్న గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం–విస్తృతం చేయడం ద్వారా, దేశవ్యాప్తంగా పెద్దెత్తున ప్రజలను సమీకరించి భూస్వామ్య వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేక వర్గ పోరాటాలను తీవ్రతరం చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 2017–2022 నూతన విప్లవ ప్రతీఘాతుక పథకాన్ని కూడా ఓడించగలమని మనం నిర్ద్వందంగా ప్రకటించవచ్చు.

గత 2016 సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం (10 నెలల కాలం)లో దేశవ్యాప్తంగా గెరిల్లాయుద్ధ చర్యలు తీవ్రతలోనూ, విస్తృతిలోనూ పెరిగాయి. అయినప్పటికీ తీవ్రతరమైన శత్రు దాడుల్లో మన పార్టీ, పీఎల్‌జీఏ, ప్రజా నిర్మాణాలకు చెందిన స్వీయాత్మక శక్తులు నష్టం పోవడంతో పాటు, చెప్పుకోదగిన సంఖ్యలో మన ఆయుధాలు, మందుగుండును కూడా శత్రువు హస్తగతంచేసుకున్నాడు. కామ్రేడ్ లెనిన్ చెప్పినట్లు, విప్లవం విప్లవ ప్రతీఘాతుకత్వాన్ని ఎదుర్కొనడం ఎంత వాస్తవమో, ఆ విప్లవ ప్రతీఘాతుకత్వాన్ని ఓడించడం ద్వారానే ప్రజాయుద్ధం–గెరిల్లా యుద్ధం పురోగమిస్తుందనేది కూడా అంతే వాస్తవం. శత్రు పథకాలకు దీటైన కౌంటర్ ఎత్తుగడలను రూపొందించుకొని ఆచరణలో వాటిని అమలు చేయడం కోసం సర్వశక్తులను కేంద్రీకరించడం, బోల్షివీకరణ క్యాంపెయిన్ వెలుగులో వివిధ కార్మికవర్గేతర

ధోరణులకు వ్యతిరేకంగా పార్టీ నాయకత్వంలో పీఎల్‌జీఎల్‌ను సుదృఢం చేయడం, ప్రజలను సమీకరించి-సాయుధం చేసి ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం చేయడం ద్వారానే అది అజేయంగా పురోగమించగలుగుతుంది.

**బుర్కపాల్ ఆంబుష్ అనంతరం శత్రువు రూపొందించిన నూతన విప్లవ ప్రతీఘాతుక పథకమే 'సమాధాన్' వ్యూహం :**

ఈ సంవత్సరపు టీసీఓసీల్లో, ప్రతిఘటన చర్యల్లో భాగంగా దేశవ్యాప్తంగా మన పీఎల్‌జీఏ కొనసాగించిన గెరిల్లాయుద్ధ చర్యలు శత్రువు రూపొందించుకున్న మిషన్-2017కు గట్టి ప్రతిఘటనగా నిలిచాయి. ముఖ్యంగా బుర్కపాల్ ఆంబుష్ తరువాత భారత దోపిడీ పాలక వర్గాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఆందోళనకు గురయ్యాయి. దీంతో మే 8నాడు ఢిల్లీలో కేంద్ర హోంశాఖ మంత్రి అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించి భారత మావోయిస్టు ఉద్యమ నిర్మూలన కోసం నూతన విప్లవ ప్రతీఘాతుక పథకాన్ని-వ్యూహాన్ని, ఎత్తుగడలను రూపొందించారు. ఈ విప్లవ ప్రతీఘాతుక పథకం ప్రకారం రానున్న ఐదు సంవత్సరాల్లో (2017-2022) దేశంలో మావోయిస్టు ఉద్యమాన్ని నిర్మూలించడం లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. ఈ విప్లవ ప్రతీఘాతుక పథకంలోని వ్యూహం-ఎత్తుగడల్లోని ముఖ్యమైన అంశాలు కిందివిధంగా ఉన్నాయి.

1. మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లలో పాల్గొనే పోలీసు, పారా మిలిటరీ, కమాండో బలగాలు ఆత్మరక్షణ పద్ధతులను విడనాడి పూర్తిగా దూకుడుగా (అఫెన్సివ్) దాడులు చేయాలని, మావోయిస్టు ఉద్యమ బలమైన ప్రాంతాల్లోకి చొరబడి దాడులు చేయాలని నిర్ణయించారు. అంటే మన గెరిల్లాబేసులపై, వ్యూహాత్మక ప్రాంతాలపై దాడుల కేంద్రీకరణ ఉంటుంది.
2. భారత వాయుసేన, వివిధ పారా మిలిటరీ బలగాలకు చెందిన ఎయిర్‌బోర్న్ బలగాల (యుద్ధ విమానాల, హెలికాప్టర్ల ఆధారంగా దాడులు చేసే బలగాలు) వైమానిక దాడులు చేయాలని నిర్ణయించారు.

   వైమానిక దాడులు చేయడం కోసం, మావోయిస్టుల దాడుల్లో గాయపడే పోలీసులను తరలించడం కోసం 24 గంటలు ఎయిర్ సపోర్టు అందేలా మెకానిజాన్ని బస్తర్ రేంజిలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నారు. రానున్న రోజుల్లో మన ఉద్యమ బలమైన ప్రాంతాల్లో/వ్యూహాత్మక ప్రాంతాల్లో అవసరమైతే ఇలాంటి దాడులు చేయడం కోసం ఎయిర్ సపోర్టు అందించే మెకానిజాన్ని అభివృద్ధి చేస్తారు. వీటన్నింటి ఆధారంగా పీఎల్‌జీఏ బలగాలపై రాత్రిపూట కూడా దాడులను తీవ్రతరం చేస్తారు.
3. ఇంటిలిజెన్స్ వ్యవస్థను మరింత విస్తరించి, పటిష్టం చేయాలని నిర్ణయించారు. హ్యూమన్



స్థితి ఏర్పడింది. దీంతో దేశంలోని చిన్న ఉత్పత్తిదారులు, చిన్న వ్యాపారులు కూడా రానున్న రోజుల్లో పోరాటాలు చేసే పరిస్థితులు నెలకొంటున్నాయి.

దేశంలో బ్రాహ్మణీయ హిందూ ఫాసిజం దాడి దళితులపై, ఆదివాసులపై, మత మైనారిటీలపై, మహిళలపై, పీడిత జాతులపై, ప్రగతిశీల మేధావులపై రోజు రోజుకూ తీవ్ర రూపం దాలుస్తోంది. దీనికి వ్యతిరేకంగా ఈ సెక్షన్లు అన్నీ వేర్వేరు రూపాల్లో పోరాడుతున్నాయి. ఈ మధ్యకాలంలో ఈ దాడులు అడ్డూఆపూ లేకుండా కొనసాగుతున్నాయి. కర్నాటకలో ప్రముఖ ప్రగతిశీల పత్రికా సంపాదకురాలు, రచయిత గౌరీ లంకేష్‌ను హత్య చేశాయి. గుజరాత్‌లో ఉనా దళితులపై దాడి - వారి ప్రతిఘటన తర్వాత ఉత్తరప్రదేశ్‌లోని సహారన్‌పూర్ తదితర చోట్ల దళితులపై నిరాటంకంగా దాడులు కొనసాగిస్తున్నాయి. కశ్మీర్ జాతి విముక్తి పోరాటంపై, గూర్ఖాలాండ్ డిమాండ్‌తో కొనసాగిన సమరశీల పోరాటంపై మిలిటరీ, పారామిలిటరీని ప్రయోగించి అణచివేత తీవ్రతరం చేశాయి. విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులపై దాడులు పెరిగిపోయాయి. మహిళలపై ప్రత్యేకించి విశ్వవిద్యాలయాల్లో విద్యార్థినులపై పితృస్వామిక ఆంక్షలు విధించి మనుధర్మాన్ని రుద్దుతున్నాయి. ఈ నేపథ్యంలో బ్రాహ్మణీయ హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా స్థానిక స్థాయి నుండి మొదలుకుని కేంద్రం వరకు ఎక్కడికక్కడ ఒక్కటయి, సమరశీలతతో సమైక్య పోరాటాలు చేసే దిశగా పరిస్థితులు పరిపక్వమవుతున్నాయి. హిందూ ఫాసిస్టుల దాడి భారత సమాజంలో మౌలిక వైరుధ్యాలను మరింత తీవ్రతరం చేస్తూ విప్లవ పరిస్థితులను మరింత అనుకూలంగా మారుస్తున్నాయి. ఇవి బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు వ్యతిరేక ఐక్యసంఘటన ఏర్పాటుకు ఎంతో అనుకూలతలను కల్పిస్తున్నాయి.

2008వ సంవత్సరంలో అమెరికాలో మొదలయ్యి ప్రపంచం మొత్తంగా విస్తరించిన ఆర్థిక సంక్షోభం ఇప్పటికీ పరిష్కారం కాలేదు. సామ్రాజ్యవాద దేశాలన్నీ ఈ సంక్షోభ పరిష్కారానికి అనుసరించిన ప్రయత్నాలన్నీ విఫలమవుతూ వస్తున్నాయి. దీంతో సామ్రాజ్యవాద దేశాలు ఆర్థికంగా 'రక్షణ విధానాల్ని' (ప్రొటెక్షనిస్టు విధానాలు), రాజకీయంగా ఫాసిజాన్ని, మిలిటరీపరంగా యుద్ధాల్ని పరిష్కార మార్గంగా ఎంచుకుంటున్నాయి. దీంతో అంతర్జాతీయ రంగంలోని మౌలిక వైరుధ్యాలన్నీ తీవ్రతరమవుతూ వస్తున్నాయి.

మధ్యప్రాచ్యం, దక్షిణ చైనా సముద్ర ప్రాంతం, కొరియా ద్వీపకల్పం సామ్రాజ్యవాద అమెరికా, రష్యా, చైనాల ఘర్షణలకు కేంద్రాలుగా మారాయి. చైనా, ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా అమెరికా 5 లక్షలకు పైగా అమెరికా, దక్షిణ కొరియా దళాలను ఆసియా-ఫసిఫిక్ ప్రాంతంలో తరలించింది. సామ్రాజ్యవాద చైనా తన దోపిడీ ప్రయోజనాల కోసం ముందు నుండే తన సన్నాహాలు చేసుకుంటున్నది. సామ్రాజ్యవాద రష్యా ఒక పక్క చైనాతో చెలిమిని పెంచుకుంటూ మధ్యప్రాచ్యంలో తన స్థితిని నిలబెట్టుకోవడానికి అమెరికాతో తలపడుతున్నది.

చేశారు. రానున్న రోజుల్లో రైతాంగ ఆందోళనలు మరింత సమరశీలంగా సాగుతూ, సంఘటితపడే అవకాశాలున్నాయి.

నల్లధనం, అవినీతి, ఉగ్రవాదంలపై యుద్ధం పేరుతో మోడీ ప్రభుత్వం ఉన్నపళంగా పెద్ద నోట్లు రద్దు చేసింది. అది నల్లధనాన్ని అరికట్టకపోగా వ్యవసాయ రంగాన్ని, చిన్న పరిశ్రమలను, అసంఘటిత రంగాన్ని, చిల్లర వ్యాపారాన్ని తీవ్రంగా దెబ్బ తీసింది. పెద్దనోట్ల రద్దుతోపాటు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న సామ్రాజ్యవాద అనుకూల విధానాల ఫలితంగా పారిశ్రామికాభివృద్ధి మందగించింది. వీటన్నింటి ఫలితంగా భారత ఆర్థిక వ్యవస్థ 'అభివృద్ధి రేటు' తీవ్రంగా దెబ్బతిన్నది. ద్రవ్యోల్బణం పెరుగుతున్నది. దీంతో చిన్న పెట్టుబడిదారులతో, వ్యాపారస్థులతోపాటు సమాజంలోని అన్ని సెక్షన్లు ఆర్థికంగా తీవ్ర ఇక్కట్ల పాలవుతున్నారు.

దేశంలో 18 కోట్ల మంది విద్యావంతులైన నిరుద్యోగులున్నారు. ఏటా ఒక కోటి మందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తామన్న మోడీ ఎన్నికల వాగ్దానం ఈ మూడేళ్ళ కాలంలో అక్షరాలా బూటకమని తేలిపోయింది. ఈ మూడేళ్ళలో మోడీ ప్రభుత్వం కేవలం 2.5 లక్షల ఉద్యోగాలు మాత్రమే కల్పించింది. ఏటా ఒక కోటీ ముప్ఫై లక్షల మంది డిగ్రీలు పట్టుకుని ఉద్యోగ మార్కెట్‌లోకి వస్తుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి ఉద్యోగాలు కల్పించలేని ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలుగా తేలిపోతున్నాయి. దీంతో రానున్న రోజుల్లో ఈ నిరుద్యోగ సైన్యం మిలిటెంట్ పోరాటాలు చేపట్టే అవకాశాలు పెరుగుతున్నాయి.

ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అమెరికన్‌లకే మొదటి ప్రాధాన్యత (అమెరికన్లనే మొదట ఉద్యోగాల్లోకి తీసుకుని, మెరుగైన వేతనాలు చెల్లించాలనే) విధానాల్ని అనుసరిస్తూ హెచ్ 1 బీ వీసా విషయంలో మార్పులు చేశాడు. దీనితో అమెరికాకు వెళ్ళి ఉద్యోగాలు చేయాలనుకునే వారికి ఉద్యోగావకాశాలు తగ్గాయి. బ్రిటన్, ఆస్ట్రేలియా, సింగపూర్ తదితర సామ్రాజ్యవాద, పెట్టుబడిదారీ దేశాలు కూడా వలసల (ఇమ్మిగ్రేషన్) మీద పలు నిషేధాలు విధించాయి. దీంతో భారత ఐటీ పరిశ్రమలో 5-6 లక్షల మంది ఉద్యోగాలు పోయే పరిస్థితి నెలకొంది. మరోవైపు అంతర్జాతీయంగా ఆర్థిక సంక్షోభం కొనసాగుతూ ఉండడంతో విదేశాల్లో భారత దేశవాసులైన ఉద్యోగులను తొలగించడమే కాకుండా, కొత్తగా ఉద్యోగ అవకాశాలు లేకుండా పోతున్నాయి. ఇది ఇలా ఉంటే వర్ణ వివక్షతో భారతీయులపై అమెరికాతో సహా పలు దేశాలలో దాడులు పెరుగుతున్నాయి. దీంతో ఐటీ పరిశ్రమ ఉద్యోగులతో సహా ఇతర రంగాల్లోని ఉద్యోగులు, విద్యార్థులు ఆందోళనల బాట పడుతున్నారు.

ఒకే దేశం-ఒకే పన్ను పేరుతో జులై 1 నుండి అమలులోకి వచ్చిన జీఎస్‌టీ (వస్తు, సేవల పన్ను) విధానంతో దేశవ్యాప్తంగా లక్షలాది చిన్న ఉత్పత్తిదారులు, చిన్న వర్తకులు చితికిపోయి కేవలం బహుళజాతి సంస్థలు, వారి దళారీల ఉత్పత్తులు, వ్యాపార శాఖలే దేశమంతా రాజ్యమేలే



ఇంటిలిజెన్స్‌తోపాటు ప్రత్యేకించి టెక్నికల్, ఎలక్ట్రానిక్ ఇంటిలిజెన్స్‌ను విస్తరించి, పటిష్టం చేయాలని నిర్ణయించారు. యూఏవీ/డ్రోన్లు, సాటిలైట్స్, జీపీఎస్, థర్మల్ ఇమేజింగ్, ఇన్‌ఫ్రారెడ్ టెక్నాలజీ, సీసీ టీవీ కెమెరాలు, రాడార్లు ఉపయోగించి ఇంటిలిజెన్స్‌ను సేకరించాలని నిర్ణయించారు.

మనకు సివిల్, మిలిటరి సప్లయిలను అందించే, ఇతరత్రా పనులు చేసిపెట్టే వ్యక్తులను ఇన్‌ఫార్మర్లు-కోవర్టులుగా మార్చుకోవడానికి దీని ప్రకారం శత్రువు తీవ్రంగా ప్రయత్నిస్తాడు. వివిధ రకాల టెక్నికల్, ఎలక్ట్రానిక్ ఇంటిలిజెన్స్ వ్యవస్థల ద్వారా పీఎల్‌జీఏ కదలికలపై నిరంతరం తీవ్రమైన నిఘా ఉంటుంది.

4. ఈ విప్లవ ప్రతీఘాతుక దాడులను సమర్థవంతంగా నడపడం కోసం ఇప్పటి వరకు కలకత్తాలో ఉన్న సీఆర్‌పీఎఫ్ వ్యూహాత్మక కమాండ్ కేంద్రాన్ని రాయ్‌పూర్‌కు తరలించారు. ఇప్పటి వరకు ఛత్తీస్‌గఢ్‌లో రాష్ట్ర స్థాయిలో ఉన్న యూనిఫైడ్ కమాండ్‌తోపాటు జిల్లా స్థాయిలో ఆపరేషనల్, టాక్టికల్ యూనిఫైడ్ కమాండ్లను నిర్మించాలని నిర్ణయించారు.
దీని ప్రకారం జిల్లా స్థాయిలో ఆపరేషన్లను ప్లాన్ చేయడానికి ఆయా జిల్లాల్లోని సివిల్, పోలీసు, పారా మిలిటరి, వాయుసేన అధికారులందరిని కలిపి యూనిఫైడ్ ఆపరేషనల్ కమాండ్లను ఏర్పాటు చేయడంతో పాటు, ఆ ఆపరేషన్లను ఫీల్డ్‌లో అమలు చేయడానికి వెళ్ళే అన్ని రకాల కేంద్ర, రాష్ట్ర బలగాల ఉన్నతాధికారులతో టాక్టికల్ యూనిఫైడ్ కమాండ్లను ఏర్పాటు చేస్తారు.
5. కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాల నడుమ సమన్వయంలో జరుగుతున్న లోపాలను సరిదిద్ది మెరుగైన సమన్వయం సాధించాలని నిర్ణయించారు. దీని ప్రకారం కంబాట్ ఆపరేషన్లు, రోడ్డు నిర్మాణ పనుల రక్షణ, ఆర్‌ఓపీ తదితర పనులకు వెళ్ళే బలగాల్లో తప్పనిసరిగా మూడింట ఒక వంతు రాష్ట్ర బలగాలుండాలని, స్థానిక బలగాలు ముందు భాగాన ఉండాలని నిర్ణయించారు.
6. సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బూర్జువా వర్గాల దోపిడీకి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం (రోడ్ల నిర్మాణం, వంతెనల నిర్మాణం, కమ్యూనికేషన్స్-ఫైబర్ ఆప్టికల్ నెట్‌వర్క్ నిర్మాణం, రైల్వే, కరెంట్ లైన్ల నిర్మాణం వగైరా) తాము చేపట్టిన పనుల్ని 'అభివృద్ధి'గా, వాటిని వ్యతిరేకిస్తే, వాటి రక్షణ కోసం వచ్చే పోలీసు, పారా మిలిటరీ బలగాలను నిర్మూలిస్తే, అటువంటి చర్యల్ని అభివృద్ధి వ్యతిరేక చర్యలని మనపై పెద్దఎత్తున దుష్ప్రచార క్యాంపెయిన్‌ను నడపాలని నిర్ణయించారు.
7. కౌంటర్ ఇన్‌సర్జెన్సీ, కౌంటర్ టెర్రరిస్టు ఆపరేషన్లలో ఇజ్రాయిల్ మద్దతును తీసుకోవాలని నిర్ణయించారు. మావోయిస్టు బలగాలపై దాడులు చేయడం కోసం భారత పారా

మిలిటరీకి, వాయుసేనకు ఇజ్రాయిల్ నుండి ట్రైనింగ్ ఇప్పిస్తున్నారు. అత్యాధునిక, బయోటెక్ ఆయుధాల్ని, టెక్నాలజీని దిగుమతి చేసుకుంటున్నారు.

8. దండకారణ్యంలోని సుక్మా జిల్లాను కోర్ ఏరియాగా ఎంచుకుని దాడులు చేయడం కోసం ప్రత్యేక పథకాన్ని రూపొందించారు. ఇందుకోసం రెండు బెటాలియన్ల కోబ్రా బలగాలను మోహరించాలని నిర్ణయించారు.
9. మావోయిస్టు కార్యకలాపాలను అరికట్టడం కోసం వారి ఆర్థిక వనరులను దెబ్బ తీయాలని నిర్ణయించారు.

పైన పేర్కొన్న వ్యూహాన్ని–ఎత్తుగడలను ఎనిమిది రకాల కార్యాచరణగా ప్రతిపాదించి ఆ ఎనిమిది అక్షరాలతో 'సమాధాన్' అనే పదం రూపొందించి అదే తమ ప్రస్తుత వ్యూహమని కేంద్ర హోం శాఖ ప్రకటించింది : ఎస్ అంటే స్మార్ట్ లీడర్‌షిప్ (చురుకైన నాయకత్వం), ఎ అంటే అగ్రెసివ్ స్ట్రాటజి (దూకుడు వ్యూహం), ఎం అంటే మోటివేషన్ అండ్ ట్రైనింగ్ (ప్రేరణ, శిక్షణ), ఎ అంటే యాక్షనబుల్ ఇంటిలిజెన్స్ (కార్యాచరణకు ఉపయోగపడే నిఘా సమాచారం), డి అంటే డాష్ బోర్డ్ బేస్డ్ ఇండికేటర్స్ (చేతికి అందుబాటులో ఉండే సూచికలు), హెచ్ అంటే హార్నెసింగ్ టెక్నాలజీ (సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం), ఎ అంటే యాక్షన్ ప్లాన్ ఫర్ ఈచ్ థ్రెట్ (ప్రతి సవాలుకూ తగిన కార్యాచరణ ప్రణాళిక), ఎన్ అంటే నో యాక్సెస్ టూ ఫైనాన్సింగ్ (ఆర్థిక వనరులను అడ్డగించడం) – SAMADHAN – సమాధాన్ అనేదే ఈ వ్యూహం.

ఆగస్టు 15 సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడి, క్విట్ ఇండియా 75వ వార్షికోత్సవాల నాటికి (2022 నాటికి) భారతదేశాన్ని 'నూతన భారతం'గా అభివృద్ధి చేసే ఎజెండాను ప్రకటించాడు. దీని ప్రకటిత లక్ష్యాలుగా చెత్తా చెదారం లేని పరిశుభ్రమైన, పేదరికాన్ని రూపుమాపి అభివృద్ధి చెందిన, అవినీతిరహిత, టెర్రరిస్టురహిత, కులతత్వం, మతతత్వం (ఫండమెంటలిజం) లేని భారతాన్ని నిర్మించాలని మోడి పిలుపునిచ్చాడు. ఇది సామాన్య ప్రజానీకాన్ని మభ్య పెట్టేది మాత్రమే. ఈ ప్రకటిత ఎజెండా వెనుక దాగివున్న నిజమైన లక్ష్యం – దేశాన్ని సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బూర్జువా, బడా భూస్వామ్య వర్గాల ప్రయోజనాలకు ఎలాంటి ఆటంకాలు లేని భారతదేశాన్ని నిర్మించడమే, సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బూర్జువా, బడా భూస్వామ్య వర్గాల అధికారాన్ని సుస్థిరం చేసుకోవడమే. ఒక వైపు దేశాన్ని అమెరికా సామ్రాజ్యవాదానికి దక్షిణాసియాలో నమ్మిన బంటుగా నిలుపుతూ చైనాను ఎదుర్కోవడం, మరోవైపు దేశంలో అగ్రకులాల ఆధిపత్యాన్ని సుస్థిరం చేయడం కోసం పీడిత కులాలను ప్రత్యేకించి దళితులను అణగదొక్కడం (తమ భాషలో కులతత్వరహిత) ద్వారా, మత మైనారిటీలను అణచివేయడం (తమ భాషలో మతతత్వరహిత) ద్వారా, బ్రాహ్మణీయ హిందూ ఫాసిజాన్ని బలోపేతం చేయడం; సామ్రాజ్యవాదానికి, దళారీ బడా బూర్జువాజీకి, బడా భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా వర్గ పోరాటాన్ని, సాయుధ పోరాటాన్ని నడిపే మావోయిస్టులను అణచివేయడం ద్వారా కశ్మీర్, ఈశాన్య జాతుల విముక్తి పోరాటాలను అణచివేయడం (తమ భాషలో టెర్రరిస్టు నిర్మూలన) ద్వారా 'హిందూ రాజ్యాన్ని' స్థాపించడం – ఇవే 'నవ భారత నిర్మాణపు' అసలు లక్ష్యాలు. కాబట్టి 'నవ భారత' నిర్మాణం కోసం భారత విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించడమే భారత దోపిడీ పాలక వర్గాల లక్ష్యం. ఈ రెండింటిని కలిపి అర్థం చేసుకున్నప్పుడే 'సమాధాన్' దాడి ఎంత ఫాసిస్టుగా ఉంటుందో అర్థమవుతుంది.

ఈ విప్లవ ప్రతీఘాతుక నూతన పథకం, వ్యూహం–ఎత్తుగడల ప్రకారం దాని ప్రధాన కేంద్రీకరణ దండకారణ్యం, బిహార్–ఝార్ఖండ్‌లపైన ఉన్నప్పటికీ, దేశవ్యాప్త విప్లవోద్యమ నిర్మూలనే దాని లక్ష్యం. దీన్ని తిప్పికొట్టి ఓడించడం కోసం ప్రజలను పెద్దెత్తున చైతన్యపరిచే, సంఘటితపరిచే కృషిని క్రియాశీలంగా చేపట్టేందుకు యావత్తు విప్లవ శిబిరం సిద్ధం కావాలి.

## దేశీయంగా, అంతర్జాతీయంగా విప్లవానికి అనుకూలంగా పెంపొందుతున్న పరిస్థితిని వినియోగించుకుని శత్రుదాడిని ఓడిద్దాం :

1991 నుండి మొదలుకుని నేటివరకు గత 26 సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచీకరణ విధానాల్ని అందులో భాగంగా కార్మిక వ్యతిరేక, రైతాంగ వ్యతిరేక విధానాల్ని అనుసరిస్తున్న ఫలితంగా కార్మిక, కర్షక ప్రజారాశులు బతుకులు దర్భరంగా మారిపోయాయి. పారిశ్రామిక, సేవా రంగాలు బహుళజాతి కార్పొరేట్ల పరం అవుతూ కార్మికుల నామమాత్ర హక్కులు కాలరాచి వేయబడుతున్నాయి. దీని వల్ల సంఘటిత, అసంఘటిత రంగాల్లోని లక్షలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయి వీధుల పాలవుతూ పోరాట బాట పడుతున్నారు. కార్మిక ఉద్యమాలపై, వాటి నాయకత్వంపై తీవ్రమైన నిర్బంధం అమలవుతున్నది. అనేక మంది కార్మిక నాయకులు తప్పుడు కేసులపై జైళ్ల పాలై జీవిత శిక్షలు అనుభవించాల్సిన స్థితి దాపురించింది. అయినప్పటికీ దేశవ్యాప్తంగా మిలిటెంట్ కార్మికోద్యమాలు కొనసాగుతున్నాయి. మరో వైపు వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయింది. రైతాంగానికి గిట్టుబాటు ధరలు లభించక అప్పుల భారంతో బతుకులీడుస్తున్నారు. ప్రపంచ బ్యాంకు ఆదేశాలను గత రెండున్నర దశాబ్దాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కారణంగా భారత వ్యవసాయ రంగం దెబ్బతింటూ చిన్న, మధ్యతరగతి రైతాంగపు బతుకులు చితికిపోతున్నందున గత రెండున్నర దశాబ్దాల కాలంలో రెండున్నర లక్షల మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మోడీ మూడేళ్ళ పాలనలో 36 వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ మధ్యకాలంలో గిట్టుబాటు ధరల కోసం రైతాంగం మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, పంజాబ్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాలలో మిలిటెంటు ఆందోళనలు